క్లుప్తంగా

గురువు జ్ఞాపకార్థం వస్త్రదానం



వస్త్రదానం చేస్తున్న దృశ్యం

టెక్కలి: స్థానిక బీసీఆర్ పాఠశాలకు చెందిన కరస్పాండెంట్ ఆర్.సీ.పట్నాయక్ ఇటీవల మృతి చెందారు. దీంతో ఆయన జ్ఞాపకార్థం పూర్వపు విద్యార్థులంతా అభయం యువజన సేవా సంఘం నేతృత్వంలో పలువురు నిరుపేదలకు అన్నదానం, వస్త్రదానం కార్యక్రమాలను ఆదివారం చేపట్టారు.

రక్తదానం



రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువత

కంచిలి: మండలంలోని మండపల్లి గ్రామంలో ఉన్న సీతయ్య ఫౌండేషన్ 4వ వార్షికోత్సవంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో 30 మంది యువత రక్తదానం చేశారు. శ్రీకాకుళం రిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో చేపట్టిన శిబిరంలో వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.సలీమ్ భాషా, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సీతారాం, సీతయ్య ఫౌండేషన్ నిర్వాహకులు గుళ్ల రమేష్, మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు సత్కారం



క్రీడాకారులను సత్కరిస్తున్న గ్రామస్తులు

పలాస: అండమాన్‌లో మార్షల్ ఆర్ట్స్‌లో బ్లాక్ బెల్ట్ సాధించిన బొడ్డపాడు గ్రామస్తులు మద్దిల వెంకటేష్, మద్దిల నితిన్ అనే క్రీడాకారులను స్వగ్రామంలో ధ్యాన్‌చంద్ స్పోర్ట్స్ క్లబ్ వేదికపై సోమవారం ఘనంగా సన్మానించారు. ఇంకా ఎన్నో మెడల్స్ సాధించి గ్రామానికి ఖ్యాతి తీసుకు రావాలని గ్రామస్తులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ తామాడ మదన్, గర్తం తులసీరావు, బురద ధనరాజు, తెప్పల చిట్టిబాబు, నిరంజన్ పాణిగ్రాహి, ఆర్మీ జవాన్లు చంద్రశేఖర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రోత్సాహకాలు



నగదు ప్రోత్సాహకం అందజేస్తున్న దృశ్యం

కాశీబుగ్గ: పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతులు ఆదివారం అందించారు. పాఠశాల వేదికపై హెచ్ఎం తులసీరావు అధ్యక్షతన పలాస-కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బళ్ల గిరిబాబు చేతులమీదుగా నగదు అందజేశారు. పాఠశాలకు చెందిన నెయ్యిల జయశ్రీ ప్రథమ స్థానంలో నిలవడంతో రూ.3 వేలు, నెయ్యిల దివాకర్ ద్వితీయ స్థానం సాధించడంతో రూ.2 వేలు, అయితి ఉషశ్రీ తృతీయ స్థానంలో నిలవడంతో రూ.2 వేల నగదు బహుమతులు తల్లిదండ్రులతో కలిసి అందుకున్నారు.

ఉపాధి పనులు ప్రారంభం



పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్ బాలరాజు

వజ్రపుకొత్తూరు: మండలంలోని అమలపాడు గ్రామంలో ఉపాధి పనులను సర్పంచ్ దున్న రత్నం బాలరాజు సోమవారం ప్రారంభించారు. ఎండల నేపథ్యంలో వేతనదారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ కారాడ గిరిబాబు, గ్రామ సచివాలయ సర్వేయర్ సోమేశ్వరరావు, ఫీల్డ్ అసిస్టెంట్ బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.



కవిటి: శిలగాం గ్రామంలో...



నందిగాం: ఉన్నత పాఠశాలలో కిట్లు అందజేస్తున్న పేరాడ తిలక్



టెక్కలి: కిట్లు అందజేస్తున్న ఎంపీపీ సరోజనమ్మ తదితరులు



మందస: కిట్లు అందజేస్తున్న ఎంపీపీ డొక్కరి దానయ్య

బడి గంటలు మోగిన వేళ... మది సంబర పడుతోంది

- పాఠశాలల ప్రారంభం రోజే విద్యార్థులకు జేవీకే కిట్లు
- హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థులు, తల్లిదండ్రులు

ఇచ్ఛాపురం, పలాస, టెక్కలి నియోజకవర్గాల్లో పండగ వాతావరణంలో పాఠశాలల్లో జగనన్న విద్యా కానుక కిట్లను సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రారంభం రోజే కానుక అందడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. వరుసగా నాలుగో విడత అందజేసిన కిట్లను విద్యార్థులు వినియోగించుకొని, ఉన్నత శిఖరాలు అధిరోహించాలని వక్తలు సూచించారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్య బలోపేతమవుతోందని పేర్కొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



సంతబొమ్మాళి: విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న పీఏసీఎస్ చైర్మన్ జగన్నాయకులు



సోంపేట: విద్యా కానుక కిట్లు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు



టెక్కలి: కె.కొత్తూరు ప్రభుత్వ పాఠశాలలో...



ఇచ్ఛాపురం రూరల్: కె.శాసనాంలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, సాయిరాజు తదితరులు



కోటబొమ్మాళి: ఊడికిలపాడు గ్రామంలో...



టెక్కలి: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జగనన్న విద్యా కానుక కిట్లు అందజేస్తున్న దువ్వాడ వాణి తదితరులు



కోటబొమ్మాళి: లఖందిడ్డి గ్రామంలో...



వజ్రపుకొత్తూరు: దోకులపాడు గ్రామంలో...



ఇచ్ఛాపురం: కిట్లను పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ రాజలక్ష్మి



టెక్కలి: బొప్పాయిపురం గ్రామంలో...



కాశీబుగ్గ: కొత్తూరు గ్రామంలో...



కవిటి: బొరివంక గ్రామంలో..



కవిటి: మాణిక్యపురం గ్రామంలో...



కోటబొమ్మాళి: బాలుర హైస్కూల్‌లో..



కంచిలి: మకరాంపురంలో కిట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ నర్తు రామారావు, సాయిరాజ్ తదితరులు



వజ్రపుకొత్తూరు: అమలపాడు గ్రామంలో...

అన్ని వర్గాలకు బాసటగా పాలన

- జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ
- కంచిలిలో గడప గడపకూ మన ప్రభుత్వం



లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న పిరియా విజయ తదితరులు

కంచిలి: రాష్ట్రంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలుస్తోందని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని కంచిలి-1 సచివాలయం పరిధి గొల్లకంచిలి గ్రామంలో నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అధ్వర్యంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. ఈ ప్రభుత్వం చేపడుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి తెలియజేశారు. ఇంకా వారికి ఏమైనా సమస్యలున్నాయనేది తెలుసుకొని, అక్కడికక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎమ్మెల్సీ నర్తు రామారావు, రెడ్డిక కార్పొరేషన్ చైర్మన్ దుక్క లోకేశ్వరరెడ్డి, ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, ఏఎంసీ చైర్మన్ బాబూరావు, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, ఆర్‌బీకే చైర్మన్ లడ్డుకేశవ పాత్రో, బొగాబెణి ఎంపీటీసీ సభ్యుడు బొండాడ వైకుంఠరావు తదితరులు పాల్గొన్నారు.

నవరత్నాలతో నవశకం



సంక్షేమ పథకాలు వివరిస్తున్న దువ్వాడ వాణి

- వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి
- మలగాం పంచాయతీలో గడప గడపకూ మన ప్రభుత్వం

సంతబొమ్మాళి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలతో రాష్ట్రంలో నవశకం తీసుకొచ్చారని వైఎస్సార్‌సీపీ నాయకురాలు దువ్వాడ వాణి అన్నారు. మండలంలోని మలగాం పంచాయతీ చెరువుగట్టువానిపేట, దేపిల్లివానిపేట, కుమ్మందనవానిపేటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాల లబ్ధిని బుక్‌లెట్‌ల ద్వారా వివరించారు. స్థానికుల సమస్యలను తెలుసుకొని, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న సీఎంను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మెరుగు రాజేశ్వరి, పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, సురాడ వెంకటేష్, కొండయ్య, నక్క భీమారావు, పి.రామకష్ణ, కె.సతీష్, సుగ్గు రామిరెడ్డి, పి.మేనకేతనరెడ్డి, సవరయ్య పాల్గొన్నారు.

పేదలందరికీ ఇళ్లే ప్రభుత్వ ధ్యేయం



నూతన ఇంటిని ప్రారంభిస్తున్న ఎంపీపీ దానయ్య తదితరులు

మందస: పేదలందరికీ ఇళ్లు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ డొక్కరి దానయ్య, జెడ్పీటీసీ సభ్యురాలు సవర చంద్రమ్మ, వైస్ ఎంపీపీలు సీర ప్రసాద్, కొర్నాని ఆదినారాయణ అన్నారు. మండలంలోని బొగాబంద పంచాయతీలో సామూహికంగా నిర్మించిన జగనన్న కాలనీ ఇళ్లను సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక కృషితో ఒకేచోట నూతనంగా గ్రామాలు ఏర్పడ్డాయని తెలియజేశారు. సర్పంచ్ రౌతు జయలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ గార రామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

రాయితీ విత్తనాలను వినియోగించుకోవాలి



విత్తనాలు పంపిణీ చేస్తున్న జెడ్పీటీసీ యశోద తదితరులు

సోంపేట: ప్రభుత్వం వ్యవసాయ శాఖ ద్వారా ఖరీఫ్ సీజన్‌కు పంపిణీ చేస్తున్న రాయితీ వరి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ తడక యశోద అన్నారు. మండలంలోని పలాసపురం పంచాయతీ రైతు భరోసా కేంద్రంలో రైతులకు రాయితీపై వరి విత్తనాలు సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలాసపురం సర్పంచ్ తడక జోగారావు, వ్యవసాయ సహాయకురాలు జీవిత తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి



మాట్లాడుతున్న ఏపీఎం ప్రసాదరావు

మందస: మహిళల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతోందని, పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించాలని సెర్ప్ అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గొడబ ప్రసాదరావు కోరారు. పట్టణంలోని వైఎస్సార్ క్రాంతి పథం కార్యాలయంలో సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వీవోల స్థాయిలో సమావేశాలను ఆయా తేదీల ప్రకారం తప్పక నిర్వహించాలని స్పష్టం చేశారు. చిన్న సంఘాల సమావేశాలు నిర్వహించి, మొబైల్ బుక్ కీపింగ్ చేస్తే గ్రేడింగ్ పెరుగుతుందన్నారు. పీఎంఎఫ్ఎంఈ, పీఎంఈజీపీ, సీడ్ కేపిటల్, ఉమెన్ లెడ్ ఎంటర్ ప్రెన్యూర్ పథకాలకు అర్హులను గుర్తించాలన్నారు. అర్హుల పేర్లను ఎంఎంఎస్‌కు అందజేయాలని, సీఐఎఫ్, స్త్రీనిధి, ఉన్నతి రుణాల శతశాతం రికవరీ సాధించాలన్నారు. సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సవర కాంతమ్మ, కోశాధికారి బాలక విజయశ్రీ, కార్యదర్శి మాలతిబెహరా, అకౌంటెంట్ కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నతంగా రాణించాలి



కవిటి: అవార్డులు అందజేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ విజయ తదితరులు



ఇచ్ఛాపురం: విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేస్తున్న ఎమ్మెల్సీ రామారావు, సాయిరాజ్‌లు

ఇచ్ఛాపురం రూరల్: ప్రతి విద్యార్థీ ఉన్నతంగా రాణించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త పిరియా సాయిరాజు అన్నారు. మండలంలోని కొత్త శాసనాంలో జరిగిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమంలో భాగంగా ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన ముగ్గురు విద్యార్థులకు వరుసగా రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.5 వేల ప్రోత్సాహకాలను ఎమ్మెల్సీ నర్తు రామారావుతో కలిసి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది పదో తరగతి పరీక్షల్లో సర్కారు బడుల్లో చదివిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు.

కవిటి: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించడం హర్షణీయమని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. మండలంలోని బొరివంక ఉన్నత పాఠశాలలో అత్యధిక మార్కులతో మెరిసిన ముగ్గురికి జగనన్న ఆణిముత్యాలు అవార్డులు అందించినట్లు హెచ్‌ఎం సనపల రామకృష్ణ, ఎంఈవో ధనంజయ మజ్జి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బి.శ్రీరాం ప్రసాద్, ఎంపీటీసీ డి.సతీష్, బల్లెడ జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి నిధులు కేటాయించాలి'

కోటబొమ్మాళి: మండలంలోని గంగరాం వంశధార 36 కాలువలో పూడికతీత పనులకు ఉపాధి హామీ నిధులు కేటాయించాలని మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు రోణంకి మల్లేశ్వరరావు, సర్పంచ్ బిమ్మిడి గణపతి తదితరులు అధికారులను కోరారు. మండల కేంద్రంలో సోమవారం వారు మాట్లాడుతూ.. కాలువలో 100 అడుగుల మేర పూడిక పేరుకుపోవడంతో నీటి ప్రవాహం సక్రమంగా జరగడం లేదన్నారు. ఉపాధి హామీ నిధులు కేటాయించి యంత్రాలతో పనులు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో నేతింటి సింహాచలం, ఎస్.వినోద్ తదితరులు పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలలు సాకారం

కంచిలి: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పేదల సొంతింటి కలలు సాకారమవుతున్నాయని వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా సాయిరాజ్ అన్నారు. మండలంలోని మకరాంపురం గ్రామ జగనన్న కాలనీలో ఒక లబ్ధిదారు సోమవారం చేపట్టిన గృహ ప్రవేశానికి విచ్చేశారు. ఆయనతో పాటు ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, ఆర్‌బీకే చైర్మన్ లడ్డుకేశవపాత్రో తదితరులు పాల్గొన్నారు.